3 నుంచి అంతర్జాతీయ తెలుగు మహాసభలు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 30 : ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో 12వ ద్వైవార్షిక అంతర్జాతీయ తెలుగు మహాసభలను జనవరి 3, 4, 5 తేదీలలో నగరంలోని నోవాటెల్ కన్వెన్షన్(హెచ్ఐసీసీ)లో నిర్వహిస్తున్నామని సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా సాహిత్యాలు, సంప్రదాయాలు, ఆధునిక కళలు భావితరాలకు అందించాలనే సదాశయంతో సమాఖ్య 30 ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలను ఏకం చేస్తూ అనేక సభలు, సదస్సులు, సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కోవలోనే ప్రపంచంలోని పలు దేశాల తెలుగు ప్రజలను నగరం వేదికగా జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగస్వామ్యులను చేసే లక్ష్యంతో మూడురోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సభలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. రెండోరోజు కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసారి అనసూయ సీతక్క పాల్గొంటారని వెల్లడించారు. ముగింపు రోజున పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ప్రతిరోజూ సంగీత, సాహిత్య కార్యక్రమాల కళాప్రదర్శనలు ఉంటాయని, సాహితీవేత్తలను ఈ సందర్భంగా సన్మానించుకుంటున్నట్లు తెలిపారు.

నేడు అభినందన సభ

కాచిగూడ, డిసెంబర్ 30: దేవాదాయ, ధర్మదాయ శాఖ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.బాలాజీ నేడు పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా దేవదాయ, ధర్మదాయ శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, కార్యనిర్వాహణాధికారుల సంఘం, మఫ్‌సిల్ సిబ్బంది సంఘం, ఉద్యోగుల సంఘం, అర్చకుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన సాయంత్రం 3 గంటలకు కాచిగూడలోని తుల్జాభవన్ ధర్మశాలలో బాలాజీ పదవీ విరమణ వీడ్కోలు, అభినందన సభ నిర్వహిస్తున్నట్లు దేవదాయ, ధర్మదాయ శాఖ కార్యనిర్వహణాధికారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎస్.అంజనారెడ్డి తెలిపారు. ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

హుమాయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్‌ను కలిసిన సెంట్రల్ వెల్ఫేర్ మైత్రి పీస్ కమిటీ సభ్యులు

కాచిగూడ : సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, ఎస్సైలు

మెహిదీపట్నం : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని హుమాయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మల్లేశ్ అన్నారు. సోమవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ సెంట్రల్ వెల్ఫేర్ మైత్రి పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ మల్లేశ్‌ను సన్మానించారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. అదనపు ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ప్రీతిరెడ్డి, అహ్మద్ పాష, నర్సింగ్‌రావు, మైత్రి నాయకులు మోజం అలీ ఖాన్, యూసుఫ్, చలపతి రావు, జైనుల్లాబెదిన్ ఆబేద్, షానవాజ్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

కాచిగూడ : కాచిగూడ పీఎస్ పరిధిలో డిసెంబర్ 31, జనవరి 1వ తేదీలలో అవాంఛనీయ ఘటనలు చేటు చేసుకోకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ సూచించారు. పీఎస్ పరిధిలో ఎలాంటి ఘటనలు జరుగకుండా స్థానికులతో ఏ విధంగా మమేకం కావాలి.. విధులు ఎలా నిర్వహించాలనే విషయాలపై సిబ్బందికి సోమవారం ఇన్‌స్పెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ చంద్రకుమార్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నేడు, రేపు పీఎస్ పరిధిలో ప్రజలు రోడ్లపై మద్యం సేవించకుండా, గుమికుడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎస్ పరిధిలోని బస్తీ, కాలనీలలో అన్ని వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. సమస్యలు తలెత్తితే 87126 60540లో సంప్రదించాలని సీఐ కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు డి. సుభాష్, పి.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ స్వర్ణోత్సవాలలో భాగంగా అమావాస్యను పురస్కరించుకొని రాంకోఠిలోని శక్తి గణపతి ఆలయం వద్ద అన్నదానం చేశారు. వైఎల్ఎన్ఎస్ వాసవి నిత్యాన్నదాన ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ అయిత రాములుగుప్తా, జిల్లా అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్‌గుప్తా, కోశాధికారి లింగ ప్రకాశ్‌గుప్తా, ఐపీపీ మ్యాడం దయాకర్ గుప్తాతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రేపాక వెంకటేశ్వర్లు, కొక్కొండ్ల సత్యం గుప్తా, చింతల్ ఘట్ శ్రీరాం పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

విశ్వ జాగృతి మిషన్ ఆధ్వర్యంలో తెలుగు యూనివర్సిటీలో విరాట్ భక్తి సత్సంగ్ నిర్వహించారు. ప్రవచనలు చేసిన సుధాంషు మహారాజ్ ఆశీర్వచనాలు గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు తీసుకున్నారు.

- అబిడ్స్

పౌష్టికాహారాన్ని అందజేయాలి

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 30 : అంగన్‌వాడి కేంద్రాల్లో గర్భిణులు, చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందజేయాలని ఫుడ్ కమిషన్ సభ్యుడు కొంతం గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం వెంకటస్వామి నగర్, నాంపల్లి సెక్టార్‌లోని గౌస్‌పురా అంగన్‌వాడీ కేంద్రాల్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిత్యావసరాలు అందుతున్నాయా, పౌష్టికాహారం పంపిణీ ఏ విధంగా ఉందని అనే అంశాలపై ఆరా తీశారు. నెల రోజుల నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు కోడి గుడ్లు సరఫరా చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత సూపర్‌వైజర్, సీడీపీవో అధికారులతో సరఫరాలో ఎందుకు జాప్యం జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఎందుకు సరఫరా చేయడం లేదో ఫుడ్ కమిషన్‌కు నివేదికను పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. పౌష్టికాహారంలో నాణ్యత, పరిశుభ్రత పాటించాలని సూచించారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, డిసెంబర్ 30 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు..

హుమాయూన్‌నగర్, మెహిదీపట్నం, ఎంఐజీహెచ్, శ్రీరాంనగర్, మురాద్‌నగర్ ప్రాంతాలు

2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

హుమాయూన్‌నగర్, విజయ్‌నగర్ కాలనీ, క్యాస్టిల్ హిల్స్, ఐడీబీఆర్‌టీ రోడ్, జహరా మసీద్, ఎస్‌బీఐ కాలనీ, కైలాష్‌నగర్, దేవుని కుంట శ్మశాన వాటిక, లేబర్ అడ్డా, కేజీఎన్ హోటల్, సయ్యద్‌నగర్ 1,2, అహ్మద్‌నగర్, ఫస్ట్‌లాన్సర్, భోలా నగర్, శ్రీరాం నగర్, బడా బజార్, పోచమ్మ బస్తీ, ఖాజా నగర్, హాశంకంపౌండ్, ప్లైని స్కూల్, నయీ బస్తీ, మిలటరీ గోడ ప్రాంతాలు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, డిసెంబర్ 30 : జ్ఞాన్‌బాగ్ కాలనీలోని కోట్లాది విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ జీహెచ్ఎంసీ కమిషనర్, డిప్యూటీ మేయర్‌ను కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్, డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం సమర్పించారు. జ్ఞాన్‌బాగ్ కాలనీలో జీహెచ్ఎంసీకి సంబంధించిన స్థలంలో ప్లే గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ ఉండేదని, రెండంతస్తుల భవన నిర్మాణం కోసం శ్లాబు వేశారని కమిషనర్ ఇలంబర్తికి వివరించామన్నారు. ఈ విషయమై పద్నాల్గవ సర్కిల్ అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు కూడా వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఇందుకు కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్‌ను ఆదేశించినట్లు ఆనంద్‌కుమార్ గౌడ్ తెలిపారు.

స్వెటర్లు, మంకీ క్యాప్‌లు అందించాలి

వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు, స్వెట్టర్లు, మంకీ క్యాప్‌ల గురించి చర్చించారు. యూనియన్ అధ్యక్షుడు రాంబాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి ఎల్లమయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ జి. లక్ష్మీనారాయణ, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ జమీల్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోకపేట్ జంగయ్య, మహ్మద్ జలీల్, బి. జ్ఞానేశ్వర్, బి. శ్రీనివాస్‌రెడ్డి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎం. సూర్యనారాయణ, షబ్బీర్, యాదగిరిలతో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

- అబిడ్స్

రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్

గోల్డ్ మెడల్ సాధించిన సాహిల్ సింగ్

అబిడ్స్, డిసెంబర్ 30 : రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తమిళనాడు అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 12వ సౌత్ ఇండియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో తెలంగాణ నుంచి 92 కేజీల విభాగంలో సాహిల్‌సింగ్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ నెల 27వ తేదీ నుంచి తమిళనాడు జోహిందర్ స్పోర్ట్స్ అకాడమీ తమిళనాడు స్టేట్ ఓలింపిక్ అసోసియేషన్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ అథారిటీ తమిళనాడు సేలమ్‌లో ప్రారంభమైన పోటీలలో మంగళ్‌హాట్ ధూల్‌పేట లాలా తాలీమ్‌కు చెందిన క్రీడాకారుడు సాహిల్ సింగ్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని కోచ్ పర్వేష్ సింగ్ పహిల్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన సాహిల్ సింగ్ మాట్లాడుతూ.. ధూల్‌పేట మినీ స్టేడియంలో జరిగిన శివాజీ కేసరి, లాలా కేసరి, సుభాష్ చంద్రబోస్ కేసరి, తుల్జాభవాని కేసరి, ఉస్మానియా యూనివర్సిటీలలో జరిగిన పోటీలలో బంగారు పథకాలతో పాటు వివిధ షీల్డ్‌లను గెలిచినట్లు తెలిపారు. సౌత్ ఇండియా నుంచి గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని అన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

సరుకులు పంపిణీ చేస్తున్న సహారా స్వచ్ఛంద సంస్థ సేవకులు

గోల్నాక : సహారా స్వచ్ఛంద సంస్థ 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. అంబర్‌పేట తిరుమలనగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో పేద విద్యార్థినులకు నిత్యావసర సరుకులను సంస్థ డైరెక్టర్ టీఎన్ బాలముకుంద్ అందజేసి, అన్నదానం చేశారు. స్వచ్ఛంద సేవకులు డాక్టర్ రాధికరోహిణి, రజిత, పద్మజ, పాండు, చంద్రలేఖ, రామ్మోహన్‌రావు, కరుణాసింగ్ హాజరై.. సంస్థ వ్యవస్థాపకులు దివంగత రామగిరి నర్సింగ్‌రావు 37 ఏండ్లుగా చేసిన సేవలను కొనియాడారు. సంస్థ ప్రతినిధులు, సిబ్బంది ప్రదీప్, డాక్టర్ ముఖేశ్, భాస్కర్, యశ్వంత్, వెంకటాద్రి, నవిత, సంహిత గాంధారి, రమ పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా మధుసూదన్

గోల్నాక : రాష్ట్ర గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) అధ్యక్షుడిగా అంబర్‌పేట బాపునగర్ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ చైర్మన్ సాధుల మధుసూదన్ గెలుపొందారు. సాధుల మధుసూదన్‌కు 2220 ఓట్లు పోలవగా, సమీప ప్రత్యర్థి ప్రకాశ్ బాబుకు 91 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శిగా ఎన్. రమేశ్‌బాబు, కోశాధికారిగా పి.రాఘవేందర్ గెలుపొందారు. వీరికి ట్రస్మా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్రా నారాయణరెడ్డి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, కేంద్ర సంఘం కార్యదర్శి బొలిగిద్ద శంకర్, జిల్లా శాఖ సభ్యులు వైదిక్ శస్త్ర, శ్రీధర్ నాయుడు, పీఆర్వో మహ్మద్ వహీద్, దవాఖాన యూనిట్ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు సాయి కృష్ణ, శివకుమార్, ఈఎన్‌టీ యూనిట్ అధ్యక్షుడు తూముకుంట రాజు పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

అన్నదానం

సోమావతి అమావాస్యను పురస్కరించుకుని కోఠి రాణిపార్క్ నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు ప్రారంభించారు. శ్రీకాంత్, రవి, ప్రభు, సాయి బిల్ల, మనోజ్, నరేశ్, చోటు పాల్గొన్నారు.

- అబిడ్స్

గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ మహాంకాళి ఆలయంలో సోమవారం సోమావతి అమావాస్యను పురస్కరించుకుని కులవృత్తుల సంఘం సలహాదారు బి.సాయిబాబాచారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి సురేశ్‌చారి అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు.

- మెహిదీపట్నం

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

కార్వాన్ : ద్విచక్ర వాహనాల దొంగను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలను కుల్సంపురా డివిజన్ ఏసీపీ మహ్మద్ మునావర్ టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములుతో కలిసి వెల్లడించారు. 27న సర్వర్ నగర్‌కు చెందిన ఎంఏ మునీబ్ ఇంటి ముందు ఉంచిన తన హోండా యాక్టివా (TS13EH9468) చోరీకి గురైందని ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా జిర్రాకు చెందిన మహ్మద్ ఆమేర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తానే దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడి నుంచి రెండు హోండా యాక్టివాలు (TS13 EH 9468, AP11AP 2692) స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై నగరంలోని 12 పీఎస్‌లలో కేసులు నమోదై ఉన్నాయి.

రైళ్లల్లో దొంగతనాలు

కాచిగూడ, డిసెంబర్ 30: స్పెషల్ రైల్లో ప్రయాణిరాలి వెండి ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్‌కు చెందిన రమాకుమారి కాచిగూడ స్పెషల్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ మధ్య చూసుకునేసరికి బ్యాగులో 50 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.2 వేలు, 2 ఫోన్లు కనిపించలేదు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నడికుడి రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

మరో ఘటనలో..

ఉత్తర సంపర్క్‌క్రాంతి రైల్లో ఆర్మీ ఉద్యోగి నగదు, లిక్కర్ కార్డును దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. జమ్ముకాశ్మీర్‌కు చెందిన నాగేశ్వర్‌రావు ఆర్మీ ఉద్యోగి. జమ్ముకాశ్మీర్ రైల్వేస్టేషన్‌లో ఉత్తర సంపర్క్‌క్రాంతి రైలెక్కుతుండగా అతని పార్సులోంచి రూ.2500, లిక్కర్, ఆధార్, ఏటీఎం కార్డులు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం జమ్ముకాశ్మీర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

7 నుంచి ఉచితంగా అల్పాహారం, అన్నదానం

శబరిమలలోని నీలకల్ ప్రాంతంలో నిర్వహించే అన్నదాన, అల్పాహార కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించిన క్యాతం రాధాకృష్ణ, ఎం రాకేష్, విజయభాస్కర్

అబిడ్స్, డిసెంబర్ 30 : భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 14వ తేదీ వరకు శబరిమలైలోని నీలకల్ ప్రాంతంలో శబరికి విచ్చేసే భక్తులకు ప్రతి రోజూ అల్పాహారం, అన్నదానం, మంచినీటి పంపిణీని నిర్వహించనున్నట్లు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి రాకేశ్, కోశాధికారి సీఏ అనిల్ నాయర్ తెలిపారు. సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ ప్రధాన కార్యాలయంలో శబరిమలైలో నిర్వహించే అన్నదాన, అల్పాహార కార్యక్రమ బ్రోచర్‌ను అయ్యప్ప భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాతం రాధాకృష్ణ మాట్లాడుతూ.. 16 ఏండ్లుగా శబరిమలైలో అయ్యప్ప భక్తులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముందుకు సాగుతామన్నారు. అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక, వస్తు రూపేన సహాయ సహకారాలు అందించాలనుకునే వారు www.helpaneedy.in వెబ్ సైట్‌లో సంప్రదించాలని రాధాకృష్ణ దాతలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు విజయభాస్కర్, కాటేపల్లి రాజేశ్వరరావు, విజయేందర్‌రెడ్డి, రోహిత్, జగదీశ్, కల్యాణ్, శ్రీహరి, కృష్ణ, అశోక్, ఎం శ్రీనివాస్, వేణుతో పాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నూతన సంవత్సర వేడుకను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ శేషశయనరెడ్డి, విశిష్ట అతిథులుగా కథక్ నాట్య గురువు డా.అంజుబాబు , సీనియర్ అడ్వకేట్ పీబీ విజయ్‌కుమార్ విచ్చేశారు. శ్రీ ఆకాంక్ష చారిటబుల్‌ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి, డా. భవాని, పద్మజ మానేపల్లి, యలమర్తి ధనలక్ష్మి పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

మల్లేపల్లి డివిజన్‌లో జీహెచ్ఎంసీ సర్కిల్-12 ఇంజినీరింగ్ అధికారులు అంతర్గత రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం మల్లేపల్లి బడీ మసీద్ సమీపంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న వీడీసీసీ రోడ్డు పనులను ఏఈ మహేష్, ఎంఐఎం నాయకుడు జాఫర్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. -మెహిదీపట్నం

పరిశుభ్రత పాటించాలి

కాచిగూడ : అందరూ పరిశుభ్రత పాటించాలని కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు అన్నారు. సోమవారం డిపోలో ఆయన మాట్లాడుతూ కొన్నినెలలుగా గుర్తుతెలియని వ్యక్తులు ఇతర ప్రాంతాల నుంచి చెత్త, చెదారాన్ని తీసుకువచ్చి డిపో గోడ పక్కకు పాడేసి వెళ్తున్నారని, దీంతో కాచిగూడ ఆర్టీసీ డిపోలోకి తీవ్ర దుర్గంధం వచ్చి సిబ్బంది అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తరిక్షాలలో వేసి శుభ్రతను పాటించాలని సూచించారు. మట్టి కుప్పలను కాచిగూడ ఆర్టీసీ డిపో గోడ సమీపంలో వేయకుండా జీహెచ్ఎంసీ అధికారులు డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్ఓ హేమలత చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

గ్రంథాల ఆవిష్కరణ మహాసభ

చిలక భాస్కర్ రచించిన పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోదండరామ్, డీఈఓ రోహిణి

రవీంద్రభారతి : చిలక బ్రదర్స్ కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో డా.చిలక భాస్కర్ రచించిన భాగ్యనగరంలో భాస్కరుడు, తీరం చేరని కెరటాలు గ్రంథాల ఆవిష్కరణ మహాసభ సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. డా.చిలక భాస్కర్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఈ గ్రంథాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరామ్, హైదరాబాద్ డీఈఓ రోహిణి, ఉప విద్య పర్యవేక్షణాధికారి సికింద్రాబాద్ గుండప్ప, బన్న ఐలయ్య విచ్చేసి ఉపాధ్యాయుడు, రచయిత డా.చిలక భాస్కర్ రచించిన భాగ్యనగరంలో భాస్కరుడు, తీరం చేరని కెరటాలు గ్రంథాలను ఆవిష్కరించి భాస్కర్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆయనను సన్మానించారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ.. చిలక భాస్కర్ ఉపాధ్యాయ వృత్తితో పాటు పుస్తకాలను రచించారని కొనియాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది మంచి సమాజ నిర్మాణానికి కృషిచేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూ రచనల ద్వారా సమాజాన్ని చైతన్యం చేస్తూ అసమానతల నిర్మూలనకు కృషిచేశారని చెప్పారు. మరిన్ని రచనలు చైస్తూ సమాజ అభివృద్ధికి కృషిచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ తెలంగాణ విశ్వవిద్యాలయం గుండెడప్పు కనయక్య, చిలక మల్లేశం, కవి విజయభాస్కర్, శంకర్ తదితరులు పాల్గొని డా.చిలక భాస్కర్‌ను సన్మానించారు.

మిలిటరీ క్వార్టర్స్ క్రమబద్ధీకరణను చేపట్టండి

టోలిచౌకి ఎండీలైన్స్‌లో ఉన్న నిజాం మిలిటరీ క్వార్టర్స్ క్రమబద్ధీకరణను పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం శాసన సభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో సోమవారం ఎమ్మెల్యే హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో సమావేశమయ్యారు. సంబంధిత డిఫెన్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని కలెక్టర్‌కు వివరించారు.

- మెహిదీపట్నం

మల్లేపల్లి డివిజన్ పానీ గ్రౌండ్‌లో యూసుఫ్ అలీ రెజ్లింగ్ టోర్నమెంట్‌ను ఆజం ఆధ్వర్యంలో నిర్వహించారు. టోర్నమెంట్‌ను నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాపోటీలు యువకుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయన్నారు. నాయకులు ఆరిఫ్ రిజ్వ